# అభయం

రామచిలక రామచిలక
ఏడ కెడితివి ?
అడవిదాటి ఊరిలోకి
ఎగిరి పోతివి
ఊరిలోనివారు నిన్ను
పట్టుకుండిరా ?
పట్టుకేమి ? రాజుగారె
పట్టుకెళ్లిరి !
రాజుగారు పట్టుకెళ్లి
ఏమిచేసిరి ?
బంగారు పంజరములోనే
పడుకొమ్మనిరి !
ఆకలైతే నీకు తిండి
ఏమిపెట్టిరి ?
పంచభక్ష్య పరమాన్నము
లన్ని పెట్టిరి !
నిన్ను ముద్దు చేయువారు
ఎందరుందురు ?
ఆటగాండ్రు, పాటగాండ్రు—
లెక్కకందరు !

నీవు లేకపోతే, తాను
ఉండగలుగునా?
ఉండలేదు గనుక నన్ను
తరుముకొచ్చెను!
ఉండిపోక, ఎందుకిట్లు
పారిపోతివి?
భోగమేల? భాగ్యమేల?
స్వేచ్ఛ చాలును!

—పిల్లల కోసం వ్రాసిన పాట యిది!

అవును, పిల్లలకోసమే! మొక్కై వంగనిది మ్రానై వంగునా?

పంచటానికి సాధ్యపడనంతగా చేవబారిపోయింది యిప్పటి సమాజం భావిసమాజానికైనా యిట్టి దుర్గతి వాటిల్లకుండా వుండాలంటే-ఏ దేశానికైన పిల్లలే దిక్కు! పోతన తన భాగవతాన్ని మట్టిలో దాచిపెట్టినట్లు-మానవత జీవంపోసే కొన్ని విలువల్ని మనం పిల్లల్లో దాచి, పెంచాలి. ఈ బాధ్య తల్లిదండ్రులదా? ఉపాధ్యాయులదా? సమాజానిదా? సర్కారువారిదా?... అందరిదీనూ!—పోలీసువాళ్ల లాలూచీతో రాత్రి తెల్లవార్లూ జరిగే తిరణాల తయారైన నేటి సమాజ వాతావరణంలో పిల్లలమీద ఉపాధ్యాయుడి ప్రభావ ఎంత వుంటుంది? సేతువుమీద ఉడత దులిపిన ఇసుక రేణువంత!....అం చాలు!

....ఈ పాట పిల్లలకు నేర్పాను. అయితే వాళ్లలో ఒక కుర్రాడ ఆ పాటలో స్పందించే హృదయంమీద ఒక ప్రయోగంలాంటిది చేసి, మన సూక్ష్మ సిద్ధాంతాన్ని నా ముందు పెడతాడని నేను కలలో కూడా అనుకోలేద

వాడి పేరు గాంధీ! గాంధీ నా వద్ద లెంపకాయలు తిని చదువుకుం న్నాడు. నేనేదో తమాషాకంటున్న మాట కాదిది! దేశంలోని పేర్ల జాబి సంపాదించండి. అందులో ఒక్క గాంధీలే కాదు, నెహ్రూలు, బోసు ఎందరో మీకు కనిపిస్తారు.

ఆ రోజు పిల్లలంతా ఆ పాటను అప్పజెప్పవలసివుంది. అందరికంటే ముందు గాంధీ లేచి చేతులు గట్టుకుని నుంచున్నాడు. సీళ్ళు నములుతూ మేష్టరుగారూ....' అన్నాడు.

'చెప్పు మరి!' అన్నాను.

వాడు పాట చెప్పలేదు.

'చెప్పలేవా?'

'చెప్పగలను కానీండి, మీరు స్వేచ్ఛ చాలన్నారు కదా—మరైతే ండీ—మరేనండీ....' అంటూ మాటలు వెతుక్కోసాగాడు.

'ఏమిట్రా ఆ తికమక? నువ్వు చెప్పాలనుకున్నదేదో నింపాదిగానే ప్పు!'

వాడొక చిత్రమైన కథ చెప్పాడు. దాన్ని నా మాటల్లో మీకు బుతాను.

కోడి గ్రుడ్లు పెట్టును. గ్రుడ్లు తిన్నచో బలము కలుగును. కొందరు డిమాంసము తిందురు. గాంధీ వాళ్లమ్మ మూడు రూపాయలిచ్చి, మూడు లల కోడిపిల్ల నొకదాన్ని కొనుక్కుంది. అది మచ్చికయ్యేంతవరకు దాని ది హక్కు శాశ్వతం కాదు. కాబట్టి తాడువేసి దొడ్లోవున్న నులకమంచం లికి కట్టిపెట్టింది. ముందర చల్లిన గింజల్ని బొక్కుతూ, ఆ కోడి పగలల్లా లా వుండేది. రాత్రుల్లో పెచ్చగా గంపకింద ముడుక్కునేది. ఇలా రెండు జులు గడిచాయి.

ఈ రెండు రోజులూ గాంధీని ఆవహించిన మానసికస్థితి అనిర్వచ యమైనది. సహజంగానే వాడు జాలిగుండె కలవాడు. దానికితోడు పంతులు ర్పిన పాట వాణ్ణి ప్రభావితుణ్ణి చేసింది.

వాడు కోడిపిల్లవైపు జాలిగా చూస్తూ మౌనంగా ఏమిటేమిటో ఆలో ంచుకునేవాడు. బంగారు పంజరాన్ని, పట్టుపరుపుల్ని, పంచభక్ష్యపరమా న్నాల్ని, ముద్దుమురిపాలతో అలరించే దాసదాసీ జనాన్నీ, సకల భోగభాగ్యాల్ని దలిపెట్టి—రామచిలుక ఎందుకు పారిపోయింది? దేనికోసం? పాపం, ఈ

'అది' కావాలని వుండదూ? ఇలా కాలికి తాడేసి కట్టిపడెయ్యడం
కదూ?

ు దానికి గింజలు వేసేవాడు. తింటున్న అన్నంలోంచి కొన్ని
దానిముందర వేసి, అది గబగబా తింటుంటే, తాను తినడం మరిచి
స్తూ నిలబడేవాడు. మంచంమీద కూర్చుని, దాన్ని తన ఒడిలో
ంకుని, రాయంచకు అభయమిచ్చిన బాలగౌతముడిలా రెక్కలు
.

ందటి రోజు. కోడిపిల్ల మనుషుల్ని చూచి బెదరి, కీచుకీచుమంటూ
సేది. కట్టుత్రాడుతో అడ్డదిడ్డంగా ఎగిరి, బోర్లపడేది. దాని
గ్గటానికి ఒక రోజు పట్టింది.

ంధీ దాన్ని తన ఒడిలో పెట్టుకున్నప్పుడు అది వాడి కళ్ళలోకి
చూసేది. ఆ గాజు కళ్లలోని చూపులకు అర్థమేమిటో ఎవరికి
అయితే, గాంధీ ఆ చూపులకు కదలిపోయేవాడు. 'నువ్వు, మీ
నాన్న కలిసి నా గొంతు కోసేస్తారు కదూ?' అని అది దిగులుగా
ట్లు. 'బాబ్బాబూ! నీకు పుణ్యం వుంటుంది. నన్ను విడిచి
మా? ఏ అడవికైనా పారిపోయి స్వేచ్ఛగా తలదాచుకుంటాను'
వేడుకుంటున్నట్లు అనిపించేది వాడికి.

ంరికి ఒక నిర్ణయానికి వచ్చాను గాంధీ. రోజూ పెందరాలే నిద్ర
. గత రాత్రి అందరూ నిద్రపోయేదాకా మేలుకున్నాడు. చప్పుడు
ొడ్లోకి వెళ్ళాడు. గంప తిరగేశాడు. కోడి కాలకున్న దారాన్ని
కోడిని రెండు చేతులతో పైకెత్తి, దొడ్డి గోడకు అవతల
పిల్లిలా నడిచివెళ్ళి గప్‌చిప్‌మంటూ ముసుగుతన్నాడు.
ిద్రపోయాడు.

యం మెలుకువ వచ్చింది. మెలకువతోబాటు కోడిపిల్ల జ్ఞప్తికి
పడక మీదినుంచి లేవడానికి భయం వేసింది గాంధీకి. గబుక్కున
మళ్ళీ ముసుగేసుకున్నాడు.

అమ్మ కేకలు చెవినిబడతాయని ఎదురుచూస్తున్న గాంధీకి — దొడ్లో కోడిపిల్ల అరపులు వినిపించాయి. వాడికి ఆశ్చర్యం వేసింది. గబుక్కున ముసుగుతీసి, చెవులు రిక్కించాడు. ఆ అరపులు దానివేనా?....గాంధీ దొడ్లోకి పరుగుతీశాడు.

తులసికోట ప్రక్కనే—కోడిపిల్ల గింజలు ఏరి తింటోంది.

నూతివద్ద నీళ్లు తోడుతున్న తల్లిని అడిగాడు వాడు: 'అమ్మా! ఆ కోడిపిల్ల మనదేనా?'

'అవునురా! ముమ్మార్తులా మనదే! అది ఎంత గారడీ చేసిందో తెలుసా? తెల్లారేసరికి కట్టుతాడు విప్పుకొంది. గంప తిరగేసేసింది. గంప పైకెత్తి దాన్ని బయటికి తీద్దామని దగ్గరికి వెళితే, గంప తిరగబడి వుంది. గంప పక్కనే కోడిపిల్ల ముడుచుకుని వుంది' అంటూ నవ్విందామె.

గాంధీ ఈ కథ చెప్పి, ఏదో తమాషా చెప్పి ముగించినంత ఉత్సాహంగా నవ్వాడు.

'నువ్వు కోడిపిల్లను తరిమేసిన సంగతి మీకు అమ్మకు చెప్పావా?' అని అడిగాను.

'చెప్పానండీ! 'అరి బడుద్ధాయ్!' అంటూ నవ్వింది. 'తింటానికి తిండీ, ముడుక్కోటానికి గూడూ, హాయిగా తిరగటానికి మైదానమంత దొడ్డీ ...ఇవన్నీ ఒదిలిపెట్టి వెళ్ళిపోయేంత తెలివితక్కువది కాదులేరా ఈ కోడి పిల్ల.... అంది మేష్టారూ!'

....నా ఆలోచనలకు అంతరాయంగా 'పాట ఒప్పజెప్పమంటారా మేష్టరుగారూ?' అన్నాడు గాంధీ.

'తరువాత చెబుదూగానీలే, కూర్చో!' అన్నాను.

ఒక నిమిషంపాటు ఆలోచనల వెంట పరుగెత్తి నన్ను నేను మరచి పోయాను. పిల్లలు—చీమ చిటుక్కుమంటే వినిపించేంత నిశ్శబ్దంగా వున్నారో, లేక చెవులు చిల్లులు పడేట్లుగా గోలచేస్తున్నారో నాకు తెలియలేదు.

ంజరంలో చిలకకు బందీ అని పేరు పెట్టింది మనమేకదా? తాను
చిలక బాధపడుతుందా? అక్బరు చేతిమీద కూర్చున్న పెంపుడు చిలక
ంచులకు ఎగిరిపోతుందా? నేను చెప్పిన రామచిలుక సర్వస్వమూ
ని, నిజంగా పారిపోయిందా?....అవన్నీ కథలు! కథ గుండ్రాయి
ఎటు తిప్పితే అటు దొర్లుతుంది.

గాంధీ చెప్పింది కథ కాదు, వాస్తవం!

కోడిపిల్ల పీక కత్తి అంచున వుందన్న మాట నిజం. అయితే
ం దానికి తెలుసునా, తెలియదా అన్నదికాదు ప్రశ్న. ఎన్ని జన్మ
న్ని ప్రాణాలైనా సంతోషంగా ధారపోసి సంపాదించదగిన స్వేచ్ఛను
డిపిల్ల ఎందుకు కాలదన్నేపింది? దాని స్వేచ్ఛకోసం తహతహ
న గాంధీని యింత గమ్మత్తుగా ఎందుకు వెక్కిరించింది? అల
పరిస్థితులతోనే తన బ్రతుకును ఎందుకు సర్దుకునేపింది? స్వేచ్ఛకంటే
దాని విశ్వాసాన్ని చూరగొనగలిగినదీ, స్వేచ్ఛ యివ్వలేని
ని దానికి యిచ్చినటువంటిదీ ఏది? దాని పేరేమి? ★